క్లుప్తంగా

టెట్ ఫీజు తగ్గించాలి

తొర్రూరు: రాష్ట్ర ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.1000 నుంచి రూ.200లకు తగ్గించాలని, గత ప్రభుత్వంలో టెట్ పేపర్ -1, 2లకు గాను రూ. 600 మాత్రమే ఉండేవని గుర్తు చేశారు. నిరుద్యోగుల నుంచి వేల ఫీజులు వసూలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, రాజశేఖర్, మధు, సురేష్, ఉపేందర్, సతీష్, యాకన్న, వేణు, నరేష్‌లు పాల్గొన్నారు.

కలశాభిషేకం



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రం శివారులోని అనంతాద్రి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వయంభూ జగన్నాథ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం స్వామి వారు, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పంచవింశతి (25 కలశాలతో) కలశస్నపనం నిర్వహించారు. ఆలయ ట్రస్టీ నూకల రామచంద్రారెడ్డి జ్యోతి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధరాచార్యులు, శ్రవణ్‌కుమారాచార్యులు ఆధ్వర్యంలో యాజ్ఞికులు శ్రీవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నేడు ఉదయం10 గంటలకు ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీనారాయణ ఇష్టి, శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుగుతుందని అర్చకులు తెలిపారు.

రూ.లక్ష విరాళం

కేసముద్రం: హైదరాబాద్‌లో నిర్మించనున్న రైతు భవనానికి రూ.లక్ష విరాళం అందిస్తున్నట్లు ఎన్ఆర్ఐలు మార్తనేని మమత, సమత తెలిపారు. వారి తల్లి శ్రీలత జ్ఞాపకార్థం చెక్కును రైతు సంఘం అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావుకు శనివారం అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాజన్న, ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న, పాపారావు, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన వేంకటేశ్వరస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం హోలీ రోజున జరిగే కల్యాణానికి చుట్టు ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు హాజరవుతారు. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

వీల్‌చైర్ వితరణ



గార్ల: హైదరాబాద్‌కు చెందిన హోప్‌స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గార్లకు చెందిన నిరుపేద దివ్యాంగురాలు జమాల్‌పూరి రంజితకు ఎస్సై ఎస్.జీనత్‌కుమార్ చేతుల మీదుగా వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిరుపేద దివ్యాంగులకు వీల్‌చైర్లు అందజేసిన సంస్థ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్, సభ్యులు కుశాల్, సురేష్, రమేష్, శ్రీనివాస్, హరి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నరేష్ రెడ్డి



మరిపెడ రూరల్: ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును శనివారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపాడు.

హోలీ సంబురాలు



చిన్నగూడూరు: మండలంలోని పలు పాఠశాలలో ముందస్తు హోలీ సంబురాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని సమర్థ విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని ఆనందోత్సాహాలతో గడిపారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

స్వాతంత్ర్యం కోసం, బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై సోషలిస్టు భావజాలంతో వీరోచిత పోరాటం చేసిన విప్లవవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. అవినీతి, మతోన్మాదంపై భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మధు



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



మహబూబాబాద్ రూరల్: భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో..



తొర్రూరు: నివాళులర్పిస్తున్న పీవైఎల్, పీడీఎస్‌యూ నాయకులు



కేసముద్రం: నివాళులర్పిస్తున్న నాయకులు



కురవి: నివాళులర్పిస్తున్న నాయకులు



గార్లలో కాగడాల ప్రదర్శన..



మహబూబాబాద్ అర్బన్: కాగడాల ప్రదర్శన..



కొత్తగూడ: మాట్లాడుతున్న బూర్క వెంకటయ్య



నెల్లికుదురు: మండల కేంద్రంలో..

తాగునీటి కొరతను నివారించాలి

మరిపెడ రూరల్: వేసవిని దృష్టిలో పెట్టుకొని మండలంలో తాగునీటి కొరతను నివారించాలని సీపీఎం మండల కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా శనివారం వీరన్న మాట్లాడుతూ.. మరిపెడ మండలంలోని 44 గ్రామ పంచాయతీలు, 15 మున్సిపాలిటీ వార్డులు ఉన్నాయన్నారు. 125 హెబిటేషన్ పరిధిలో 133 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉన్నట్లు పేర్కొన్నాడు. కొంత కాలంగా మిషన్ భగీరథ తాగునీరు సరిపడా సరఫరా కావడంలేదని, పలు గ్రామాల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిపాడు. అదేవిధంగా గిరిజన తండాల్లో తాగునీటి కొరత ఏర్పడి వ్యవసాయ బావులను ఆశ్రయస్తున్నట్లు, బావుల్లో కూడా భూగర్భజలాలు అడుగుంటుకుని పోతున్నాయన్నారు. అధికారులు స్పందించి తాగునీటికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రజల దాహార్తి తీర్చాలని వీరన్న కోరాడు.

సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్ రూరల్: రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్‌లలో పనిచేస్తున్న దడవాయిల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర దడవాయిల సంఘం అధ్యక్షుడు సరసాని సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయికి వినతిపత్రం అందజేశారు.

మరోసారి అధికారంలోకి వచ్చేందుకు కుట్ర

నెహ్రూసెంటర్: పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల వేళ మరోసారి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. ప్రతిపక్షాలే లక్ష్యంగా కేంద్ర ఏజెన్సీలతో దాడులు చేయడాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను జిల్లా కేంద్రంలో శనివారం దహనం చేశారు. ఈసందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారం చేపట్టేందుకు 400స్థానాల గెలుపే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు, నేతలపై ఈడీ, ఇతర సంస్థలను ఉపయోగిస్తుందని ఆరోపించారు. ప్రతిపక్ష నేతలను అరెస్టులు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, రావుల రాజు, నాగన్న, తోట శ్రీనివాస్, ప్రకాశ్, భద్రయ్య పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తోపాటు ఇండియా కూటమి నేతల అక్రమ అరెస్టులను ఖండించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథిరెడ్డి అన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో అరెస్టులను ఖండిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో లబ్ధి కోసమే బీజేపీ ప్రభుత్వం ఇండియా కూటమి నేతలను భయాందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, నాయకులు రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మేక వీరన్న, ఫాతిమా, మాలోత్ రవీందర్, మంద శంకర్ పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర చెల్లించాలి



మాట్లాడుతున్న సుదర్శన్‌రావు

కేసముద్రం: రైతులు పండించే ప్రతి పంటకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కేసముద్రం మార్కెట్‌లో రైతులకు జరుగుతున్న దోపిడీని అరికట్టాలని తెలిపారు. బీజేపీ రైతుల పంటలకు మద్దతు ధర ఇస్తామని చెప్పి అమలు చేయడంలో విఫలం అయిందన్నారు. స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. రైతుల బాధలు, సమస్యలు తీరాలంటే ధర్నాలు, ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, నాయకులు బొబ్బ యాకూబ్ రెడ్డి, గుడిపాటి రాజారావు, వెంకట్‌రెడ్డి, రమేష్, సోమిరెడ్డి, జలంధర్, బుజ్జి, పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



కొత్తగూడ: కవాతు ప్రారంభిస్తున్న ఎస్పీ

కొత్తగూడ/గూడూరు: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ అన్నారు. మండలకేంద్రంలో శనివారం పోలీస్ కవాతును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని నక్సల్స్ ప్రాంతాల్లో మరింత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు బాబూరావు, రవికుమార్, ఎస్సై దిలీప్, పోలీసులు పాల్గొన్నారు.



గూడూరు: పోలీసుల కవాతు

నెగ్గిన అవిశ్వాసం

ఎంపీపీ పదవి కోల్పోయిన రాజేశ్వరి

పెద్దవంగర: పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర ఎంపీపీ ఈదురు రాజేశ్వరిపై ఎంపీటీసీ సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు ఈనెల 5న తొర్రూరు ఆర్డీఓకు 6గురు ఎంపీటీసీలు నోటీసు అందజేశారు. అందులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలతో సమావేశం చేపట్టారు. అవిశ్వాసానికి అనుకూలంగా 6 మంది ఎంపీటీసీలు మద్దతుగా ఆమోదం తెలపడంతో ఎంపీపీపై అవిశ్వాసం నెగ్గినట్లుగా తీర్మానించి ఆమోదం తెలిపారు. దీంతో రాజేశ్వరి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి పదవి కోల్పోయారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నూతన ఎంపీపీ నియామకంపై వివరాలు వెల్లడిస్తామని ఆర్డీఓ జి.నర్సింహారావు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన, ఎంపీటీసీలు బానోతు రవీందర్ నాయక్, ఎర్ర సబిత, బానోతు విజయ, ఈరెంటి అనురాధ, మెట్టు సౌజన్య, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుమాధవ్, ఆర్ఐ లస్కర్, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఆర్డీఓ నర్సింహారావు

పోషకాహారంతో గర్భిణులకు ఆరోగ్యం

దోర్నకల్: పోషకాహారంతో గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ దోర్నకల్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఎల్లమ్మ తెలిపారు. మండలంలోని చిలుకోడు గ్రామంలో గొల్లచర్ల సెక్టార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం ఉత్సవాల్లో సీడీపీఓ మాట్లాడారు. సూపర్‌వైజర్ వెంకటరమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామంలో అంగన్‌వాడీ-1, 2 కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఎండీ షఫీ, అంగన్‌వాడీ టీచర్లు ఉమ, కె.విజయలక్ష్మి, సీఏ హైమావతి, ఆశ కార్యకర్త ఉపేంద్ర, యాకమ్మ, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని పెనుగొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ దుర్గ పిల్లలకు అందించే ఆహారం, ఆరోగ్య విషయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నంబికిషోర్, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

బయ్యారం: తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం శ్రేయస్కరమని కోయగూడెం పాఠశాల హెచ్ఎం డి.శ్రీనివాసరావు అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కోయగూడెం ప్రాథమిక పాఠశాలలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

తొర్రూరు రూరల్: మండలంలోని పత్తేపురం, మాటేడు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషక పదార్థాలపై అవగాహనతోపాటు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ముఖ్యఅతిథిగా సీడీపీఓ హైమావతి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జలగం సునీత, అంగన్‌వాడీ టీచర్స్ శైలజ, పద్మ, జ్యోతి, ప్రసూన, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండంలోని రాజులకొత్తపల్లి గ్రామ క్లస్టర్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మల్లీశ్వరీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: బాలింతలు, బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని డాక్టర్ పి.కిరణ్మయి సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వి.స్వరూప, పద్మ, పుష్పమ్మ, రాధిక పాల్గొన్నారు.

గార్ల: గర్భిణులకు పౌష్టికాహారం అందించడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తాడని ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లమ్మ అన్నారు. శనివారం గార్లలోని రైతువేదిక భవనంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సంపూర్ణ, గోపమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, కృష్ణకుమారి, సరిత, నీలాదేవి, వసంత, విక్టోరియా పాల్గొన్నారు.

నర్సింహులపేట: మండలంలోని బొజ్జన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవాలకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ హాజరై మాట్లాడారు.

గూడూరు: పోషకాహారంతో ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ కళావతి అన్నారు. మండలంలోని చిన్న ఎల్లాపురం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు.



దోర్నకల్: గర్భిణులకు సీమంతం చేస్తున్న సీడీపీఓ



తొర్రూరు రూరల్: పత్తేపురంలో..



గార్ల: గర్భిణులకు సామూహిక సీమంతాలు..

కుష్ఠు వ్యాధి నివారణ సర్వే

తొర్రూరు రూరల్: కుష్ఠు వ్యాధి నివారణకు ఇంటింటి సర్వే చేపట్టినట్లు డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో జరుగుతున్న కుష్ఠు వ్యాధి నిర్ధారణ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇప్పటికే సుమారు 650మందికి పైగా కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయ్‌కుమార్, కృష్ణ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

కేసముద్రం: మండలంలోని అర్పనపల్లి గ్రామ సమీపంలోగల వాట్టివాగులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం సీజ్ చేసినట్లు ఆర్ఐ బాబు తెలిపారు. మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాస్ అనే వ్యక్తి వట్టి వాగులో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

పరామర్శ..

మహబూబాబాద్ రూరల్: పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ తండ్రి సంకా సత్యనారాయణ ఇటీవల మృతిచెందగా కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

కనులపండువగా లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం



వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నర్సింహులపేట: మండల కేంద్రంలోని లక్ష్మీతిరుపతమ్మ సహిత గోపయ్య స్వామి కల్యాణ వేడుకలు శనివారం రాత్రి కనులపండువగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మహేష్‌శర్మతోపాటు పలువురు వేదపండితులు కల్యాణం జరిపించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కొత్త సురేందర్‌రెడ్డి, కార్య నిర్వాహణ అధికారి కొత్త వెంకటమ్మ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో పెద్ద ఊరేగింపుగా తలంబ్రాలను సేకరించారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే అనుమాండ్ల యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు అనుమాండ్ల ఝూన్సీరెడ్డిలు వేడుకలకు హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు బండ బిక్షంరెడ్డి, కొత్త రవిందర్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రెడ్డి సామిరెడ్డి, మంచినీళ్ల మల్లారెడ్డి, బారి లింగయ్య, బక్కిరెడ్డి పాల్గొన్నారు.

ఇరుముడి పూజలు

కురవి: మండల కేంద్రలో భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ముగియడంతో వీరభద్ర స్వామి మాలధరించిన స్వాములు శనివారం ఇరుముడి పూజలు నిర్వహించి ఇరుమడిని ఎత్తుకుని మేళతాళాల నడుమ వరంగల్ జిల్లా కొత్తకొండలోని వీరభద్రస్వామి ఆలయానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సంగెం నాగరాజుగురుస్వామి, కోనేటి వీరన్న, కన్నెవెంకన్న, కలగూర నాగరాజు, కన్నె గురుమూర్తి, లింగన్న, అంగడి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

28నుంచి ఉత్సవాలు

దోర్నకల్: ఈనెల 28నుంచి అమ్మపాలెం గ్రామంలో శ్రీదేవి, భూదేవి, గోదా సమేత వేట వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఎండోన్‌మెంట్ కమిటీ సభ్యుడు నరేందర్ శనివారం తెలిపారు.

కొనసాగుతున్న 'పది' పరీక్షలు

దోర్నకల్: మండల కేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం సీఐ బి.ఉపేందర్‌రావు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



దంతాలపల్లి: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు కోర్టు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ మట్ట సరిత అన్నారు. మండలంలోని దాట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, మహిళలు ప్రభుత్వ చట్టాల ద్వారా ఏ విధంగా రక్షణ పొందాలి అనే అంశాలను వివరించారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్ అవసరానికి మించి ఉపయోగించవద్దన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలు, మద్యం లాంటి వాటికి బానిసలు కావద్దని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం సంజయ్ కుమార్, ఎస్సై కరుణాకర్, లాయర్లు రామకృష్ణ, అశోక్, ఎల్లేష్, నాయకుడు రవీందర్ పాల్గొన్నారు.